# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎన్జీవో సభ్యులు.

-స్పందించకుంటే కలెక్టరేట్ ముట్టడి

ఉదయం విలేఖరి, జగిత్యాల రూరల్ ,నవంబర్ 28

జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంప్ ఆవరణంలో కస్తూర్బా బాలుర పాఠశాలను గురువారం నేషనల్ హూమెన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో ) జాతీయ పౌండర్ జాతీయ అధ్యక్షులు ఐయిలేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ నక్క రమేష్ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో)సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉ ంటున్న రూమ్ లను చూసి చలించారు. ఒకే రూములో చదవడం ఒకే రూమ్ లో పడుకోవడం కనీస వసతులు లేక అవస్థలకు గురవుతున్నారు. కనీస వసతులు టాయిలెట్ రూమ్ లు లేవు. విద్యార్థులకు రావలసిన నెలసరి సరుకుల బిల్లు లేవు. ఒకే దుప్పటిలో కప్పుకొని నలుగురు పడుకోవడం దుప్పట్లు లేక చలికి వణుకుతూ.. ఉదయం నీళ్లు లేక మధ్యాహ్నం స్నానం చేయడం అనేక రోజుల నుండి కాలం వెళ్ళదీస్తున్నారు. రాత్రిళు ్ళ పడుకునే స్థలాలకు పాములు వస్తున్నాయని మా ప్రాణాలకు విలువ లేదని విద్యార్థులు కన్నీళ్లు విడుస్తూ వాపోతున్నారు. మాకు పాముల బెడద ఉందని, వర్షం కొడితే రూములు మొత్తం వర్షం నీరుతో తడుస్తూ ఊరుస్తూ తెల్లార్లు నిద్రపోక గడిపిన రోజులు ఎన్నో ఉన్నాయి అన్నారు. స్థానిక అధికారులు మా గోసాలు చూసి



స్పందించి మాకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎడ్ల కొట్టంలో ఉండే ఈ స్కూల్లో చూసి ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పిల్లల ఆవేదనను చూసి సంబంధిత అధికారులు స్పందించకుంటే పిల్లలతో కలిసి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా కన్వీనర్ వరి కోట శైలజ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాతారం పద్మ, జిల్లా మీడియా ఇంచార్జ్ నక్క సతీష్, నియోజకవర్గ ఇంచార్జి సంగేపు ముత్తు, రూరల్ మండలం అధ్యక్షులు పోడేటి సునీల్, సారంగాపూర్ మండల అధ్యక్షులు, రాజేశం, అర్బన్ మండల బాలే వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి నుండి రిలీఫ్ కోసమే వన భోజనాలు

-జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత

-జగిత్యాల డిపోలో ఉల్లాసంగా ఉద్యోగుల ఆట, పాటలు

జగిత్యాల ప్రతినిధి :

ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్, ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి. సునీత అన్నారు.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునిత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసీ కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట, పాటల కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిజ జీవిత%శీ%లో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులతో వనబోజనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించుకొవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డీఎం పేర్కొన్నారు. కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారని



అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు డిఎం జి. సునీత స్వయంగా అన్నం వడ్డించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీమతి జి. సునీత తో పాటు ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సూపర్డెంట్ జగదీశ్వరి, మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఆర్టీ ఏ సభ్యులు మాదాడి సుధాకర రావు,పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, కండక్టర్లు,డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలి.

- పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.

ఉదయం కోరుట్ల నవంబర్ 28:

కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని,పాత పెన్షన్ పథకం ను పునరుద్ధరణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరుతూ తీర్మానం చేశారు.అనంతరం కేంద్రం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి, అనే డిమాండ్ పై హరి ఆశోక్ కుమార్ ప్రసంగించారు. ఈ నెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతి గా ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను,ఉ పాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని కోరుతూ తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్



రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళు ్లగా ప్రధాన మంత్రి,కేంద్ర ఆర్థికమంత్రి లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నామన్నారు. ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు. కోరుట్ల పెన్షనర్స్ డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేది రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫో ద్దీన్, జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, వేల్పుల ప్రకాశ్ రావు,చిలుక గంగారాం,సాబితలి,రాజయ్య,మల్కయ్య,లక్ష్మీ కాంతం, శ్రీరాములు, కతలపూర్,మేడిపల్లి ,కోరుట్ల మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీ బీసీ జేఏసీ,సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు

జగిత్యాల నవంబర్ 28

:టీ బీసీ జేఏసీ,తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు సందర్భంగా టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీ బీసీ జేఏసి,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు.పది మంది నిరుపేద వృద్ధులకు చలికాలం దృష్ట్యా స్వెట్టర్లు,దుప్పట్లు అందించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ళ నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని,బీసీ లకు అట్రాసిటీ చట్టం వర్తింప జేయాలని ,బీసీ లకు కేంద్రం లో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పూలే స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ



వర్గాలకు సామాజిక న్యాయం అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసి ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు,,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జర్నలిస్టు దూడం శ్రీశైలం,బీసీ జేఏసి జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మహిళా జేఏసీ జిల్లా నాయకురాళ్ళు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,వివిధ సంఘాల ప్రతినిధులు వి.ఆశోక్ రావు, సత్యనారాయణ,యాకూబ్ ,కిషన్ రావు,సూర్యనారాయణ,విట్టల్, గంగాధర్,బక్కశెట్టి లక్ష్మి,విజయ, సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు .

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన కృష్ణారావు



ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (28)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన పుప్పాల రమ్య ఇటీవల మృతిచెందాగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం మృతురాలి కుటుంబీకులను పరామర్శించారు, ఇదే గ్రామానికి చెందిన లింగన్న ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందగా దుద్దుల లింగన్న ను పరామర్శించారు. ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,బుస రాజేశ్వర్, దేశెట్టి జీవన్, తేలు రమేష్, రాజన్న, లింగన్న ,పుప్పల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే.. అందరి మన్ననలు పొందుతారు.



ఉదయం విలేకరి, రాయికల్, నవంబర్ 28 :

విద్యార్థుల ఎదుగుదలకు నిరంతర శ్రామికుడివై అంకితభావంతో పనిచేస్తే విద్యార్థులతోపాటు అందరి మన్ననలను పొందుతారని పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగని రాందాస్ ఉ ద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ అనేది ఒక మజిలీ అని నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందటం అదృష్టం అని అన్నారు. గాలిపటాలాంటి విద్యార్థి జీవితాలకు విద్యా బోధనలో ఆధారమై నిరంతర విద్యార్థులై విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే పవిత్రమైన వృత్తి ఉ పాధ్యాయ వృత్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి,పోపా మండల అధ్యక్షులు ఎలిగేటి రాజ కిషోర్,గుట్ట సత్యనారాయణ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి,రాపర్తి నర్సయ్య,కన్నవేణి మల్లారెడ్డి, అంతడుపుల గంగారాజం,దొంతి సతీష్,లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు,మాజీ సర్పంచ్ స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొప్పారపు మానస,ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల అభయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశి ధర్మపురి గోదావరి మహా హారతి పోస్టర్ ఆవిష్కరణ



ఉదయం ప్రతినిధి బుగ్గారం నవంబర్ 28

జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని ఈనెల 30 శనివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే గోదావరి మహా హారతి పోస్టర్ ధర్మపురి గోదావరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజ్యశ్రీ అతిథేశ్వరనంద పార్వతి స్వామి శ్రీలంక గారు. వ్యవస్థాపక చైర్మన్ మురళీధర్ రావు గారు పాల్గొంటున్నారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్ మండల ఇన్చార్జి సుంకం ప్రశాంత్. భారతపు గంగాధర్. కళ్లెం నగేష్. విలాసాగరం పోచరాజు. అక్కల రాజేష్. దుస మహేష్. నక్క సాయి. బొడ్డు రవి. గొండ సంతోష్. అక్కల రమణ. మాదాసు నరేష్. సాన కిరణ్. నూర నవీన్. కూతురు నాగరాజు. కస్తూరి విజయ్. కేతి రంజిత్ గణేష్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలి.

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.




ఉదయం విలేకరి, మల్లాపూర్ , నవంబర్ 28 :

రోజువారి మెను ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం మల్లాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, స్టోర్ రూం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీగోడ నిర్మాణం గేటు కోసం ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అంచనా వ్యయాలను సిద్ధం చేయాలని ఆర్డీవో శ్రీనివాస్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం నిర్వహణ, భోజన ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన జిల్లా విద్యాధికారి రాములు, తహసీల్దార్ వీర్ సింగ్, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో రైతు పండుగ కార్యక్రమం



ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (28)

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ప్రజా పాలన ప్రథమ సంవత్సరం సందర్భంగా నవంబర్ 28 నుండి 30 వరకు జరిగే రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని , రైతులు పండించిన సన్నవడ్లకు 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని, మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి మార్కెట్ అభివృద్ధికి సుమారు కోటిరుపాయలతో ప్రణాళికలను పంపించడం జరిగిందన్నారు. మార్కెట్ యార్డ్ కు సరుకులు తీసుకువచ్చిన రైతులకు అన్ని విధాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉ పాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగం గంగాధర్ , తిమ్మపూర్ సహకారసంఘ చైర్మన్ బాస శ్రావణ్, పాలకవర్గ సభ్యులు గుమ్మల రమేష్, తిప్పిరి అశోక్, బొల్లవేణి శంకర్, దామెర శ్రీనివాస్, నాయకులు సుగుణాకర్ రావు,రాజేష్, కాట దశరథ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విధ్యర్థులకు మెను ప్రకారం గా భోజనం అందించాలి

-పాఠశాల ఆకస్మిక తనిఖీ లో తహసీల్దార్ ప్రసాద్



ఉదయం విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్( 28)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ఉపాఠశాలలో గురువారం ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు,తరగతి గదులు, మధ్యాహ్నం భోజనం ను పరిశీలించి,విధ్యర్ధులతో కలిసి భోజనం చేశారు. అనతరం మాట్లాడుతు మెనూ ప్రకారం విధ్యర్ధులకు నాన్యమైన ఆహారం అందించాలన్నారు.నిర్వహకులకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సుచించారు.అనతరం పలు సమస్యలను ఉపాధ్యాయులు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగ కార్యక్రమం విజయవంతం చేయాలి.

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



ఉదయం విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 28 :

ప్రజాపాలన ప్రథమ సంవత్సరాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ లో రైతు పండగ కార్యక్రమం విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.ఈ మేరకు గురువారం పట్టణ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కూన గోవర్ధన్ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ఈ నెల 29,30 తేదిల్లో రైతుల పండుగ కార్యక్రమాలు నిర్వహింస్తున్నట్లు మార్కెట్ యార్డులో ఇప్పటి వరకు ధాన్యం దొడ్డు రకం సుమారు 10,000 క్వింటాల వరకు కొనుగోలు జరిగిందని అలాగే వేంపేట గ్రామాల్లో సన్నరకం ధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నారని సన్నరకం ధాన్యం అమ్ముకునే రైతులకు ప్రభుత్వం నుంచి 500 భోనస్ వస్తుందని దానిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని మాట్లాడారు.ధాన్యం ఉత్పత్తిలో మన తెలంగాణా దేశంలోనే మొదటి స్థానంలో ఉందని 28,29,మరియు 30 తేదిలలో చలో మహబుబ్ నగర్ కార్యాక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గోని విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అందె భవితరాణి,గోరుమంతుల ప్రవీణ్,సంగు గంగాధర్,మానాల లింగారెడ్డి,పుల్లూరి నవీన్ కుమార్,కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి, ఆపరేటర్ సతీష్ కుమార్, సిబ్బంది మరియు రైతులు పాల్గోన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన డీఎస్పీ



**ఉదయం విలేకరి, జగిత్యాల, నవంబర్ 28 :**
జగిత్యాల డిసిఆర్బీ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పీ సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసిల్దార్



**ఉదయం విలేకరి, జగిత్యాల, నవంబర్ 28 :**
జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) ను గురువారం జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, స్టాక్ రిజిస్టర్,టెస్ట్ రిజిస్టర్లలను బియ్యం నిల్వలను కిచెన్ రూమ్, డైనింగ్ హాల్,వంట పాత్రలను, వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు. రోజు మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్, విద్యాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం



**ఉదయం విలేకరి, కోరుట్ల, నవంబర్ 28:**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన అవార్డు గ్రహీత కటుకం గణేష్ ను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి కాలంలో వివిధ రోగాలకు పాలవుతున్న వారికి రక్త దానం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని, రక్తదాన ఉద్యమాన్ని చేపట్టి కోరుట్ల పట్టణం పేరును నలు దిశలా వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి గణేష్ అని. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హాకర్ ఫెడరేషన్ అధ్యక్షులు షాహిద్ మొహమ్మద్ శ్రైక్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ముసవీర్,ఎండి అహ్మద్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, జాను తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి.



**ఉదయం విలేకరి, రాయికల్, నవంబర్ 28 :**
గురుకులాలు, పాఠశాలలో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం అందించాలని తహసిల్దార్ ఖయ్యుం అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ ణ గురుకులాన్ని సందర్శించారు. గురుకులలో ఉన్న సమస్యలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులు కలిసి భోజనం చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేసి కాల పరిమితిని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వీరి వెంట ఆర్ ఐ దేవదాస్,ప్రిన్సిపల్ ముత్యాల శ్రీనివాస్, ఉ పాధ్యాయులు బికన్,అత్రం శ్యామల, నాయకులు బీర్ షా,పరాచ శంకర్, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.



**ఉదయం విలేకరి, రాయికల్, నవంబర్ 28 :**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కౌన్సిలర్ మ్యాకల అనురాధ రమేష్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని బాలుర పాఠశాలలో వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ మధ్యాహ్న భోజనం పిల్లలకు ఎలా అందిస్తున్నారని పర్యవేక్షించారు. వంట సామాగ్రిని పరిశీలించి కాలం చెల్లిన వంట సామాగ్రి ఉ పయోగించరాదని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధా ,ఉపాధ్యాయులు సురేందర్, మహేశ్వర్ శర్మ,తిరుపతి,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి.

**-జగిత్యాల జిల్లా ఎఫ్పీ అశోక్ కుమార్**



**ఉదయం ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 :**
జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. మెగా జాబ్ మేళాలలో సుమారు 50 ప్రైవేట్ కంపెనీల సహకారంతో ఐటి, ఐటి యేతర, బ్యాంకింగ్, ఫార్మసీ తదితర రంగాల్లో సుమారు 2వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11న జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ భీమ్లవు, డిఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, రాములు, ఆర్ఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలేకు ఘన నివాళ్లు



**ఉదయం విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 28 :**
మెట్ పల్లి పట్టణంలో గురువారం బిసి జెఎసి చైర్మన్ పుప్పాల లింబాద్రి, కన్వీనర్ తోగిటి అంజయ్యల ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు చదువు నేర్పిన మహనీయుడు జ్యోతిబాపూలే అని, ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల లింగారెడ్డి, జెట్టి లింగం, షేర్ నర్సారెడ్డి, రాజ్ పాల్, రమేష్, నరేందర్, రాజేందర్, రవి, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ఉదయం విలేకరి, మల్లాపూర్, నవంబర్ 28 :**
వరి కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. గురువారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్, కుస్తాపూర్ గ్రామంలో పాక్స్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది ఎలక్ట్రిక్ కాంటలను, ప్యాడిక్లీనర్ మిషన్ పనిచేసే విధానం పరిశీలించారు ట్యాబ్ డేటా ఎంట్రీ వేగవంతం పెంచాలని రైతులకు ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు. ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్ని కి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం



కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలని. అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డిఓ,శ్రీనివాస్, డిఆర్డిఓ, రఘు వరుణ్, ఎమ్మార్వో వీర్ సింగ్, సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారు.

**ఉదయం విలేకరి, ధర్మపురి, నవంబర్ 28 :**
సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు సంతోషంగా ఉన్నారని ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్ తెలిపారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటి ధర్మపురి యార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశము లో వైస్ చైర్మన్ సంగా నర్సింహులు తో కలిసి ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పండగ కార్యక్రమాన్ని అమిస్తాపూర్, మహబూబ్ నగర్ జిల్లా నందు ఏర్పాటు చేయడం జరిగిందని, నవంబర్ 28,29 మరియు 30 తేదీలలో వ్యవసాయ ప్రదర్శనలు మరియు 30వ తేది సాయంత్రం 4.00 గం.లకు రైతు పంగడ మహాసభ నిర్వహించబడునని ఈ మహా సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని కావున రైతులు ఈ మహా సభని విజయవంతం చేయలని కోరారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలో మన తెలంగాణ రాష్టం ప్రథమ స్థానంలో ఉందని ధర్మపురి నియోజికవర్గంలో ఇప్పటికే 80శాతం రైతులకు రైతులకు ఇప్పటికే ఋణ మాఫీ చేసి ఆనందాలు పంచాం అని మిగిలి 20శాతం రైతులకు ఋణ మాఫీ అయ్యేవిధముగా ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవేళ్ళరని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు తమ ధాన్యాన్ని విక్రయి%శీ%చాలని ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకలకు రూ.500 బోనస్ కూడా రైతులకు జమ చేస్తుందని



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతు బరోస కూడా త్వరలో జమ చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం సాయ శక్తుల కృషి చేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులు పని చేయాలని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటిలో పని చేస్తున్న హమలిలకు మరియు చాట వారికి యునిఫాంలు దుస్తులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గంధం రాజయ్య, వాంకుడోత్ గీతాంజలి, ఎండి రాఫియోదిన్ గారు,ఎన్నం మధుకర్ రెడ్డి,ఏనుగు జోగి రెడ్డి,రామడుగు రవి, దైత శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి మైలారపు భూమన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.

**-గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.**

**-ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి.**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఉదయం ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 :**
నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని, చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. .రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లు ఫ్లేక్స్ లు ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయాలని సూచించారు.రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై



నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు...**

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, రాములు, ఎస్బి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ మరియు ఎస్.ఐలు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి.

**ఉదయం విలేకరి, జగిత్యాల, నవంబర్ 28 :**
పదో తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్లో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పదో తరగతి పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, రానున్న



పది తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు సత్యనారాయణ, రాజేష్, మహేష్, జిల్లా డిసిఈబి సెక్రటరీ మురళి మోహన్ చారి, ముండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోశాల షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

**ఉదయం విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 28 :**
మెట్ పల్లి పట్టణంలోని ఆరపేటలో గల శివాలయంలో గోశాల షెడ్డు నిర్మాణానికి విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోశాల నిర్మాణానికి



కమిటిని ఏర్పాటు చేశామని, త్వరలోనే షెడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని, షెడ్డు నిర్మాణానికి భక్తులు, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరశెట్టి అరుణ్కుమార్, విజయ్, ప్రోహార్ తుకారాం, మధు, భాస్కర్, హన్మాండ్లు, గంగాధర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు



**ఉదయం విలేకరి, కోరుట్ల, నవంబర్ 28 :**

కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని,పాత పెన్షన్ పథకం ను పునరుద్ధరణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరుతూ తీర్మానం చేశారు.అనంతరం కేంద్రం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి, అనే డిమాండ్ పై హరి అశోక్ కుమార్ ప్రసంగించారు. ఈ నెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతి గా ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు.

పదవీ విరమణ చేసిన ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని కోరుతూ తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ప్రధాన మంత్రి,కేంద్ర ఆర్థికమంత్రి లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నామన్నారు.ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు.కోరుట్ల పెన్షనర్స్ డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేది రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫో ద్దీన్, జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, వేల్ముల ప్రకాశ్ రావు,చిలుక గంగారాం, సాబిత్ అలీ, రాజయ్య, మల్కయ్య,లక్ష్మీ కాంతం, శ్రీరాములు, కథలాపూర్, మేడిపల్లి,కోరుట్ల మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూ ఆలయాల పై దాడిని ఖండిస్తూ హిందూ సంఘాల నిరసన

**ఉదయం విలేకరి, ముస్తాబాద్, నవంబర్ 28**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందు ఆలయల మీద జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాజీవ్ గాంధీ ప్రధాన కూడలి వద్ద నిరసన తెలిపారు. హిందూ ఆలయాలే లక్ష్యంగా కొందరు దుండగులు చెలరేగిపోతున్నారు.దేవాలయాల్లో విధ్వంసం సృష్టించడవే కాకుండా దొంగతనాలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ ఘటన మరువక ముందే శంషాబాద్ హనుమాన్ ఆలయంలో దాడి బుధవారం రోజున కరీంనగర్ లో కోతిరాంపూర్ హనుమాన్ దేవాలయాన్ని అపవిత్రం చేసినా గుర్తు తెలియని దుండగులు.అయినా ఆలయాల మీద దాడులు ఆగడం లేదు. ప్రభుత్వం వెంటనే దాడులు చేసే వారి మీద చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల చేస్తామని విశ్వహిందు పరిషత్ మరియు భజరంగ్ ముస్తాబాద్ శాఖ హెచ్చరించారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు గూడెం దేవేందర్ గారు, ఉపాధ్యక్షులు బాదవేని శ్రీనివాస్, కాల్వ బాలాజీ, భజరంగ్ మండల అధ్యక్షులు కిట్టు, బండి ప్రశాంత్, గాందే రమేష్, మురికి వెంకటేశం, వోడ్నాల రాజు, బాల్ రాజు, బండ గణేష్, రాకేష్, మహేశ్, రక్షిత్, మరియు భజరంగ్ దళ్, విశ్వహిందు పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# పులి నోట్లో తలపెట్టి సాధించుకున్న తెలంగాణ దీక్ష దివాసును విజయవంతం చేయండి

**-సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి**




**ఉదయం ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 28:**

పులి నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కిందని సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి కొనియాడారు. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి ఆఫీసులో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి టిఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ వచ్చుడో నేను సచ్చుడో అనే నినాదంతో ముందుకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కిందని గుర్తు చేశారు. ,జిల్లాల నలుమూలల నుండి ఉద్యమాన్ని ఉద్రుతపరిచి బావి తరాలను గుర్తించే విధంగా అనేక పోరాటాలు చేసి నవంబర్ 29న చేపట్టిన దీక్ష దివాస్ భారతదేశాన్ని కదిలించిన అంశమని పేర్కొన్నారు. . ఒక పార్టీకి కొమ్ముకాయకుండా అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా చూడాలని కేటీఆర్ అన్నందుకు విద్వేషపూరితంగా మాట్లాడడం సబబు కాదన్నారు. పోలీస్ కేసులకు భయపడేది లేదని మేము దేనికైనా సిద్ధం అని స్పష్టం చేశారు.రేపు సిరిసిల్ల జిల్లాలో దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని, కార్యకర్తలు ,నాయకులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లీడర్లు గుల్లపల్లి నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అప్సరా ఉన్నీసా అజ్జు, పట్టణ అధ్యక్షులు సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ గంద్రమేని సుధాకర్ రావు, బంధారపు బాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఎడ్ల లక్ష్మణ్ మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, దేవరాజు, నాగరాజు, సిత్యా నాయక్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే డాటా ఆన్లైన్ చేయండి.

**-జడ్పీ సీఈవో నరేందర్ .**



**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్, నవంబర్ 28:**

కుటుంబ సమగ్ర సర్వే డాటా ఆన్లైన్ త్వరితగతిన చేయాలని పెద్దపెల్లి జడ్పీ సీఈవో నరేందర్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గల సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియను గురువారం పెద్దపల్లి జెడ్పీ సీఈవో నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆన్లైన్లో సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి డాటాను తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా డాటా ఎంట్రీని ఎంట్రీదారులు గతిన కోరారు. ఆయన వెంట ఎంపీడీవో లలిత, ఎంపీ ఓ భాస్కర్ లతో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి ఫొటోను కూడా పెట్టాల్సిందే...

**-తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**



**ఉదయం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28**

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఎలాగైతే పెట్టారో అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ లకు గురువారం అందించారు. ముఖ్య మంత్రి ఫొటో లను పెట్టినట్లుగానే ప్రధాని ఫొటోలను పెట్టాలని పేర్కొన్నారు.చట్టాలను గౌరవించడం తో పాటుగా రాష్ట్ర, దేశ ముఖ్యమైన నాయకులను గౌరవించుకోవడం ప్రజల యొక్క భాద్యతగా పేర్కొన్నారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొట్టి ముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కానుగంటి మధుకర్ రెడ్డి, సుద్దాల సతీష్, పున్నం అంజయ్య, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నా

# రాష్ట్ర రహదారిపై కారు ఆటో డీ పలువురికి తీవ్రగాయాలు.



**ఉదయం, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 28.**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి, పాశిగామ స్టేజి మధ్య రాష్ట్ర రహదారిపై గురువారం సాయంత్రం కారు, ఆటో డీకొన్న సంఘటనలో ఆటో లో ప్రయానిస్తున్న మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ఇందారపు కిరణ్, మేడి శ్రీధర్, మేడి సతీష్, గోపతి కిషోర్ అనే యువకులకు తీవ్రగాయాలు కాగా వారిని హుటాహుటిన అంబులె న్సు లో చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు.కారు ఆటో ను డీకొట్టడంతో ఆటో నుజ్జునుజ్జయ్యింది.స్థానిక ఎస్ ఐ ఉమాసాగర్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇదే రోడ్డుపై ఇటీవల ట్రాక్టర్, బైక్ డీ కొన్న ప్రమాదంలో కుక్కలగూ డూరు కు చెందిన యువకులు మృత్యువాత పడ్డ సంఘటన మరువక ముందే మరో సంఘట నచోటుచేసుకోవడం విచారకరం రాయపట్నం నుండి కరీంనగర్ వెళ్లే ఈ రాష్ట్ర రహదారి పైగుంత లుఏర్పడడం వల్ల గుంతలను తప్పించబోయి ఇలాంటి ప్రమా దాలు చోటుచేసు కొనిపలువురు ప్రాణాలు కోల్పో తున్నారు. దీని పై వెంటనే ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందిం చి రోడ్డు మరమ్మతులు చేసి ప్రమాదాలు నివారించే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతు న్నారు.

# ట్రాఫిక్ నియమాలపై శ్రీ చైతన్య విద్యార్థుల అవగాహన ర్యాలీ



**ఉదయం ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 28 :**

ఎల్లారెడ్డిపేట పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు గురువారం ట్రాఫిక్ నియమాలపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి గారు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమం లో భాగంగా ట్రాఫిక్ నియమల పై ప్రజలలో, విద్యార్థులలో అవగాహన ,మరియు చైతన్య కోసం ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించాలని విద్యార్థులు పుష్పాలను అందిస్తూ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమాలపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డిపేట సీఐ మరియుఎస్ఐ గారు హాజరై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీ విద్య ఏ.జీ.ఎం సతీష్ గారు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, డీన్ విజయకుమార్ మహేష్ ,ఇన్చార్జి దివ్య,పూర్ణిమ, ఎ.వో.శేఖర్ పాఠశాల పీ.ఈ.టీ బాపురెడ్డి నరేందర్ ,మానస ,ప్రశాంత్ కల్పలత భార్గవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# దుమాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుక



**ఉదయం ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 28 :**

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకను దుమాల గ్రామంలో సెక్రటరీ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కదిరే శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రేండ్ల హనుమంతు , ఏఎంసి మాజీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, కానాపురం లక్ష్మణ్, అందే చంద్రయ్య, అందే సతీష్, గుంటి ఆగం, అనవేని రవి , బద్దిపడిగే మాధవరెడ్డి, రాములు, నిమ్మల బాలయ్య, పాత పెల్లి రాజం, మల్యాల ఎల్లయ్య, ఉల్లి అంజయ్య, మానాల శేఖర్, బట్టు దేవయ్య. మల్లయ్య, కదిరే స్వామి, సాహెబ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ అడ్లూరి.

**ఉదయం విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 28.**



ధర్మపురి నియోజకవర్గ ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామానికిచెందినభూతగడ్డ భాగ్యలక్ష్మి నరసింహులు నిరుపేద దంపతుల కుమార్తె సిందూజాకు హైదరాబాదులోని యశోద ఫిజియోథెరపీ కాలేజీలో సీట్ రావడంతో అడ్మిషన్ తీసుకొనుటకు ఆర్థిక పరిస్థితి అడ్డురావడం తో పాటు ఫీజు కట్టలేక గడువు ముగుస్తు న్న విషయం తెలిసిన ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే స్పందిం చి ఫీజు చెల్లించేందుకు ఆర్థిక సహాయం అందజేసి నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందితో చదువుకు దూరం అయ్యే పరిస్థితినుంచి కాపాడి తమ కూతురును ఆదుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరికి సిందూజా కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల వనభోజనం.



**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 28:**

టిఎస్ఆర్టిసి మంత్రం డిపో ఆధ్వర్యంలో కార్తీకమాస వన భోజనాలను నిర్వహించారు. మంథని డిపో నందు జరిగిన మొదటి విడత వనభోజనాలు కార్యక్రమం నందు ఉద్యోగస్తులతో పాటు వారి యొక్క స్పౌసెస్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భోజనాలతో పాటు వివిధ రకాల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . ఇట్టి పోటీలలో గెలిచిన అభ్యర్థులకు డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ బహుమతులు అందించడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు పంపిణీ.



**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 28.**

పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ఆద్వర్యంలో బెంచీలు వితరణ చేశారు. జోనల్ ఛైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక ఆర్థిక సహకారంతో 45 వేల రూపాయల విలువ గల 25 డెస్క్ బెంచీలను గురువారం పాఠశాలలో అందించారు. విద్యార్థుల సౌకర్యం కోసం డెస్క్ బెంచీలు అందించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్క జానకి, జోన్ చైర్మన్ రేకులపల్లి సుష్మ, లయన్స క్లబ్ ప్రెసిడెంట్ వేల్పుల రమేశ్, కార్యదర్శి బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ మీసాల సత్యనారాయణ, సాదుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ జైపాల్ రెడ్డి, నిట్టూరి శ్రీనాథ్ కుమార్, మెతుకు తిరుపతి, మట్ట రాంరెడ్డి, పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2 వ తేదీ నుండి ఎల్లారెడ్డిపేట లో యోగా క్లాసులు ప్రారంభం

**ఉదయం ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 28 :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిసెంబర్ 2 వ తేదీ నుండి యోగ క్లాసులు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు దుంపెన రమేష్ తెలిపారు. పతాంజలి యోగ సమితి తపోవన యోగా కేంద్రం ఉచిత యోగా శిబిరం 2 వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం 6-00 గంటల నుండి 7-00 గంటల వరకు శిక్షణ ఉంటుందని ఆసక్తి ఉన్నవారు యోగం మ్యాట్ వాటల్ బాటిల్ తీసుకొని రాగలరు 944167257, 9441174670 సెల్ నంబర్లను సంప్రదించగలరు , యోగ గురువు ఎలిగేటి కృష్ణ గారి ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం నిర్వహిస్తున్నామని దుంపెన రమేష్ తెలిపారు

# దీక్ష దివాస్ విజయవంతం చేయండి..

**-మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతిరెడ్డి..**

**ఉదయం విలేఖరి వీణవంక నవంబర్ 28:**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, నేడు జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున చేపట్టనున్నామని,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి ఓ ప్రకటనలో మాట్లాడుతూ .. వీణవంక మండలంలోని 26 గ్రామాలలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై, దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.